సాక్షి పల్నాడు

ఆదివారం । 9 । మార్చి । 2025



ప్రసన్నాంజనేయస్వామి జయంతి

రాజుపాలెం: మండలంలోని ఆకుల గణపవరంలో ప్రసన్నాంజనేయస్వామి జయంతి మహోత్సవం సందర్భంగా శని వారం లక్ష తమలపాకుల పూజ చేశారు.



రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

పెదపులివర్రు(భట్టిప్రోలు): పెదపులివర్రు గ్రామంలో కొలువైన శ్రీ భూనీళా సమేత వరదరాజస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి.

నేడే ఆంజనేయస్వామి తిరునాళ్ల



రొంపిచర్ల: మండలం లోని గోగులపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సువర్చలా సమేత అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

	ఇఫ్తార్ (ఆది)	సహర్ (సోమ)
నరసరావుపేట	6.24	5.06
గుంటూరు	6.22	5.04
బాపట్ల	6.22	5.04

రంజాన్ వేళలు

న్యూస్‌రీల్

శతచండీ మహాయాగం



సత్తెనపల్లి: పట్టణంలోని భవిష్య పాఠశాల సమీపంలో గల త్రిశక్తి దుర్గాపీఠంలో శతాధిక ప్రతిష్ఠా బ్రహ్మ, దేవి ఉపాసకులు, విశ్వ ధర్మ పరిరక్షణ వేదిక కోశాధికారి, పరమ పూజ్య హనుమత్‌స్వామి ఆధ్వర్యంలో పంచాయతన పూర్వక నవదుర్గాత్మక శత చండీ మహాయాగం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చండీ పారాయణం, శత చండీ హోమం, గురువం దనం, ప్రధాన దేవతా అర్చన, శత చండీహో మం, లలిత సహస్ర నామార్చన, దీపార్చన, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. సుదర్శన హోమం, లక్ష్మీనారాయణ హోమం, వాస్తు హోమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా గణేష్ యువసేన, త్రిశక్తి దుర్గాపీఠం బ్రహ్మో త్సవ కమిటీ, త్రిశక్తి దుర్గాపీఠం మహిళా శక్తి బాధ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

గుంటూరు లీగల్ : బార్ అసోసియేషన్ ఎన్ని కల నోటిఫికేషన్ విడుదల చేశారు. మార్చి 27వ తేదీన జిల్లా కోర్టులోని బార్ అసోసియేష న్‌కు ఎన్నికలు జరుగుతాయని బార్ అసోసియే షన్ అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి వెల్లడించారు. 2025–26 ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినట్లు శనివారం ఆయన తెలిపారు. 12న ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు పేర్కొ న్నారు. ఈ నెల 13న నామినేషన్‌ల స్వీకరణ ఉదయం 11 – సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ నెల 17వ తేదీన నామినేషన్‌ల పరిశీలన, 18న ఉపసంహరణ ఉంటుందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా 27న ప్రకటిస్తారన్నారు. ఎన్ని కల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

వెంకన్న ఆలయంలో గోవింద నామస్మరణ



రాజుపాలెం: పల్నాడు తిరుపతిగా పేరుగాం చిన దేవరంపాడు కొండపై స్వయంభూగా వెలసిన శ్రీనేతి వెంకన్నస్వామి రెండవ శని వారం తిరునాళ్లకు భక్తులు పోటెత్తారు. సమీప ప్రాంతాల నుంచే గాక సుదూర ప్రాంతాల నుం చి వేలాదిమంది భక్తులు దేవరంపాడు కొండకు విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. కొండపై స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు కన్నులారా తిలకించారు. అనంతరం స్వామివార్లను పల్లకీలో ఊరేగించారు. దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో గణపతి సురేష్ తెలిపారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు



దుగ్గిరాల: దుగ్గిరాల పసుపుయార్డు సమీపం లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థా నంలో రెండో శనివారం వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయంలో సుప్రభాతసేవ, నవనీత హరతి, నిత్య కైంకర్యాలు, నవకుం భారాధన, నరసింహ హోమం, సాయంత్రం నిత్య హోమం, ఆలయ బలిహరణ జరిగాయి. భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు సాకేత్ శర్మ, రామచంద్రులు పర్యవేక్షించారు.

కౌలు రైతులకు ఆధారమేదీ?

- యజమానులకే భూ ఆధార్ నమోదు
- ఫార్మర్ రిజిస్ట్రీలో కౌలు రైతులకు చోటు దక్కకపోవడంతో అన్యాయం
- భూ ఆధార్ నమోదైతేనే అందనున్న ప్రభుత్వ పథకాలు, రాయితీలు
- ప్రక్రియనే నిలిపివేయాలని రైతు సంఘాలు డిమాండ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో కర్షకులకు కష్టాలు



దమ్మాలపాడులో భూ ఆధార్ నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

ముప్పాళ్ళ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేసే వ్యవసాయ సంబంధిత పథకాలు, రాయితీలు వంటివి ఇకపై కౌలు రైతులు, డీకే పట్టా భూములున్న వారు, అటవీ భూములు సాగు చేసు కునే రైతులకు ఇకపై దూరం కానున్నాయి. ఆధార్ కార్డు తరహాలోనే దేశంలోని ప్రతి రైతుకు విశిష్ట సం ఖ్యతో భూ ఆధార్ కార్డులు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రానున్న రోజుల్లో ఈ కార్డులున్న వారికే పీఎం కిసాన్, అన్నదాతా సుఖీభవ పెట్టుబడి సాయం, వ్యవసాయ సంబం ధిత పథకాలు, రాయితీలపై పరికరాలు, పంటల బీమా, పంట విక్రయాలు, రుణాలపై వడ్డీ రాయితీ, సూక్ష్మ సేద్యంపై రాయితీ వంటి ప్రోత్సాహకాలు అందించనున్నట్లు నిబంధనల్లో పేర్కొన్నారు. కేం ద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఇప్పటికే భూ ఆధార్ కార్డుల జారీకి ఫార్మర్ రిజి స్ట్రీలో వివరాలు నమోదు ప్రక్రియను రైతు సేవా కేంద్రాల్లో ప్రారంభించింది. ఈ నెల 25వ తేదీలోపు వివరాలు నమోదు చేసుకోవాలని గడువు కూడా విధించింది. అయితే భూ ఆధార్ పొందేందుకు సొంతంగా భూములున్న రైతులే అర్హులని వ్యవ సాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కౌలు రైతులు, డీకే పట్టా భూములున్న దళిత, ఇతర రైతులు, అటవీ భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకునేందుకు అవకాశం ఇవ్వలేదు.

గతంలో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారికి కౌలు రైతు గుర్తింపు కార్డులు మంజూరు చేసింది.

అలాగే ఇనాం భూములు సాగు చేసుకుంటున్న రైతులు ఉన్నారు. సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలో మొత్తం సుమారు 44,741 రైతులు ఉన్నారు. వీరు కాక 18,346 మంది కౌలు రైతులు, ఇనాం భూములు, అటవీ భూములు సాగు చేసే వారు ఉన్నారు. వీరంతా భూ ఆధార్‌కు అర్హులు కారని వ్యవసాయ అధికారులు చెబుతుండటం పట్ల ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో కౌలు రైతులకు సాయం...

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాం లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కౌలు రైతులకు ప్రభుత్వం రైతు భరోసా సాయం అందించింది. క్రమం తప్పకుండా ఏడాది రూ.11,500 కోట్లు ఆర్థిక సాయం వారి ఖాతాల్లో జమ చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక భూ యజమా నులు మాత్రమే పథకాలు అర్హులంటూ భూ ఆధార్ ప్రక్రియ చేపట్టడం పట్ల సర్వత్రా విమ ర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతులకు మేలు చేయని ఇలాంటి విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ వినిపిస్తోంది. గతంలో మాదిరిగా అందరికీ పథకాలు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఇలాంటి ఉపయోగం లేని ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సర్కారు తీరు మారకుంటే మండల స్థాయిలో ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సి ఉంటుందని కౌలు రైతు సంఘం నాయకులు హెచ్చరిస్తున్నారు.

తీవ్ర నష్టం తప్పదు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన భూ ఆధార్ రిజిస్ట్రేషన్‌లో కౌలు రైతులను తీసుకోకపోవటం వల్ల వారు తీవ్రంగా నష్ట పోతారు. ప్రభుత్వం అం దించే యంత్ర పరికరాలు, సబ్సిడీ విత్తనాలు, బ్యాంకు రుణాలు, అన్నదాతా సుఖీభవ వంటి పథ కాలన్నీ అందకుండా పోతే కౌలు రైతు ఎలా బతకా లి? ఇప్పటికే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఒక్క రూపాయి కూడా పెట్టుబడి సాయాన్ని అందించలేదు.

–ముప్వా శ్రీనివాసరావు, కౌలు రైతు, చాగంటివారిపాలెం, ముప్పాళ్ళ మండలం.

ప్రభుత్వం అండగా ఉండాలి



భూమి ఉన్న రైతుకే ప్రభుత్వం అన్నీ ఇస్తే కౌలు రైతుల పరిస్థితి ఏం టి? ఎక్కువగా అంతా కౌలు రైతులే ఉంటారు. వారికి గుర్తింపు లేకుండా భూమి ఉన్న వారి పేర్లే రిజిస్ట్రీలో నమోదు చేయ టం సరైంది కాదు. సాగు ఎవరు చేస్తారో వారికే సాయం అందిస్తే బాగుంటుంది. అప్పుడే సాగుకు మనుగడ ఉంటుంది.

–శివరాత్రి ఏడుకొండలు, రైతు, దమ్మాలపాడు

సాగు చేసే రైతుకే వర్తింపజేయాలి



కొత్త విధానంతో కౌలు రైతుకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా వారికి గుర్తింపు నెంబర్ ఇవ్వాలి. కేవలం సొంత భూములున్న వారికే కార్డులు ఇస్తే మిగతా వారి సంగతి ఏం కావాలి? జిల్లావ్యాప్తంగా వేల మంది కౌలు, గిరిజన, దళిత రైతులు పథకాలు అందక నష్టపోతారు. పైగా పంటలకు గిట్టు బాటు ధర అందక, సబ్సిడీ రాక కౌలు రైతులు మరింత నష్టపోతారు. పాత పద్ధతి లోనే అన్ని వర్గాల రైతులకు పథకాలు అమలు చేయాలి.

– వై.రాధాకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, పల్నాడు

జాతీయ లోక్ అదాలత్‌లో 197 కేసులు పరిష్కారం



నరసరావుపేట టౌన్: జాతీయ లోక్ అదాల త్‌లో 197 కేసులు పరిష్కారం కాగా, రూ.1.88 కోట్లు కక్షిదారులకు పరిహారం కింద లభించిం దని 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సత్యశ్రీ తెలిపారు. మండల న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. అదాలత్‌లో సివిల్, రాజీ పడదగ్గ క్రిమినల్, చెల్లని చెక్కు, ముందస్తు వ్యాజ్యాలు, మనోవర్తి, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులు పరి ష్కారం అయ్యాయి. కార్యక్రమంలో న్యాయ మూర్తులు కె. మధుస్వామి, ఎన్. లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రాజాధిరాజ వాహనంపై నారసింహుడు



మంగళగిరి/ మంగళ గిరి టౌన్: మంగళా ద్రిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థా నంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు అత్యంత వైభ వంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగం గా నాలుగో రోజైన శనివారం స్వామి వారు రాజాధిరాజ వాహనంపై దర్శనమిచ్చారు. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళావేది కలో భక్తి గీతాలు, కూచిపూడి నృత్యం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ ఈవో రామకోటిరెడ్డి పర్యవేక్షిం చగా.. కైంకర్యపరులుగా దుగ్గిరాల మండలం పెదపాలెం గ్రామానికి చెందిన పెమ్మసాని శైలేంద్ర వ్యవహరించారు. స్వామివారు ఆది వారం రాత్రి యాళివాహనంపై భక్తులకు దర్శ నమివ్వనున్నారు.

జీవితాలతో జూదం!

- యువతను కబళిస్తున్న బెట్టింగ్ భూతం
- ఆన్‌లైన్ బెట్టింగ్ బారినపడి జిల్లాలో వరుసగా తనువు చాలిస్తున్న యువత
- స్థోమతకు మించి అప్పులు చేసి తీర్చలేక బలవన్మరణాలు
- త్వరలో మొదలవనున్న ఐపీఎల్‌తో మరిన్ని కుటుంబాలు రోడ్డున పడతాయేమోనన్న ఆందోళన
- చోద్యం చూస్తున్న పోలీసు యంత్రాంగం



సాక్షి, నరసరావుపేట: ఆన్‌లైన్ బెట్టింగ్ చాప కింద నీరులా విస్తరించి కుటుంబాలను నాశనం చేస్తోంది. ఎంతో భవిష్యత్తున్న యువత జీవి తాలు అర్ధాంతరంగా కడతేరిపోతున్నాయి. సరదా కోసం కొంతమంది, కష్టపడకుండా సులు వుగా సంపాదించొచ్చని మరికొందరు మొద లుపెట్టిన బెట్టింగ్ తుదకు ప్రాణాలనే బలితీస్తోం ది.జిల్లాలో ఇటీవల కాలంలో చోటుచేసుకున్న బలవన్మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈనెల 22వ తేదీనుంచి ఐపీఎల్ మొదలు కానుం డటంతో ఎందరి జీవితాలు ఛిద్రమవుతాయో నన్న భయాందోళన అందరిలో నెలకొంది.

యువకులు, విద్యార్థులే అధికం..

కేవలం గంటల వ్యవధిలో అధికంగా సొమ్ములు వస్తాయన్న అత్యాశతో కాస్తున్న బెట్టింగుల్లో యువకులు, విద్యార్థులే అధికంగా ఉంటు న్నారు. అరచేతిలో ఉండే స్మార్ట్ ఫోన్‌తో ప్రపం చంలో జరిగే ఏ బెట్టింగ్‌లోనైనా పాల్గొనే అవ కాశం ఉండటంతో అడ్డు ఆపు లేకుండా చెలరే గిపోతున్నారు. యువతతో పాటు మధ్యవయసు్కలు, ఉద్యోగ విరమణ పొందినివారు సైతం ఆన్ లైన్ బెట్టింగ్‌ల బారినపడటం ఆందోళన కలి గిస్తోంది. చేసిన అప్పులు తీర్చడానికి, కొత్తగా జూదం ఆడటానికి డబ్బులు లేక చైన్ స్నాచింగ్, చోరీలు, నేరాలకు పాల్పడుతున్న వారిలో అధి కంగా ఉన్నత విద్య చదివిన, చదువుతున్న వారే ఉండటాన్ని పోలీసులు గుర్తించిన సందర్భాలు లేకపోలేదు.

బుకీలు ఇక్కడే ఎక్కువ

రాష్ట్రంలో మరే జిల్లాలో లేనంతమంది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ బుకీలు నరసరావుపేటలో ఉం డటం గమనార్హం. అప్పటి ఉమ్మడి జిల్లా ఎస్పీ వెంకటప్పలనాయుడు సుమారు 150 మంది బుకీలను నరసరావుపేటలో గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ రౌడీ షీట్లను ఓపెన్ చేశారు. కీలక మ్యాచ్‌లు జరిగే సమయంలో ఆ బుకీలను పోలీసుస్టేషన్‌లో బైం డోవర్ చేసేవారు. ఈ విధానం కొంతవరకు సత్ఫలితాలనిచ్చింది. అదే విధంగా బుకీలపై ప్రస్తుత పోలీసు ఉన్నతాధికారులు సైతం దృష్టి సారించి, నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలే బుకీలుగా అధిక సంఖ్యలో ఉండటంతో పోలీసులు చర్యలకు వెనుకాడుతున్నట్టు విమర్శలు లేకపోలేదు.

ఇటీవల బలైనవారు...

పల్నాడు జిల్లాలో గత కొంతకాలంగా నిత్యం ఏదో ఒక ప్రాంతంలో బెట్టింగ్ భూతానికి బలైన వార్తలు వినిపిస్తున్నాయి. పెదకూరపాడుకు చెం దిన ఓ యువతి(34) ఎలుకల మందు సేవిం చడంతో బుధవారం మరణించింది. ఆ యువతి భర్త ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి పెద్దమొ త్తంలో అప్పులు చేయడంతో భార్య, భర్తల మధ్య మనస్పర్థలు వచ్చి బలవన్మరణానానికి పాల్పడింది.

- అదే మండలానికి చెందిన 75 త్యాళ్లూరు గ్రామానికి చెందిన ఇరువురు యువకులు బెట్టిం గ్‌లో పెద్ద మొత్తంలో పోగొట్టుకుని అప్పులు తీర్చలేక బెల్లంకొండ రైల్వేట్రాక్ వద్ద ఆత్మహత్య చేసుకున్నారు.
- నరసరావుపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి ఇంట్లో వాళ్లకు తెలిస్తే ఏమంటారోనన్న భయంతో గుంటూ రులోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు.
- ఈ నెల ఒకటో తేదీన లబ్ధిదారులకు పంచాల్సిన పింఛన్ సొమ్ముతో ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడి పోగొట్టిన సచివాలయ ఉద్యోగి ఉదంతం తెలిసిందే.

ఏదో ఒక చోట ఆపేయాలి



మద్యపానం, ధూమ పానం లాగా బెట్టింగ్ సైతం ఓ వ్యసనం. ఆ వ్యసనం ముదిరితే వ్యాధిగా మారే అవ కాశం కూడా లేకపో లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ దీన్ని 'గ్యాంబ్లిం గ్ డిజార్డర్'గా గుర్తించింది. మొదట సరదాగా మొదలయ్యే ఈ జూదం గెలిచిన ప్పుడు మరింత గెలవాలన్న ఆశతో, ఓడిన ప్పుడు పోయిన చోటే తిరిగిపొందాలన్న కసితో అప్పులు చేసైనా ఆడుతారు. చివరికి అప్పులు ఊబిలో కూరుకుపోయి డిప్రెషన్‌కు గురవుతారు. కొంతమంది చనిపోవాలన్న కఠినమైన నిర్ణయం తీసుకుంటారు. ఈ వ్యస నాన్ని ఏదో ఒక చోట ఆపగలిగి, మానసిక వైద్యుడిచేత కౌన్సిలింగ్ అందజేస్తే ఆత్మహ త్యల వరకు వెళ్లే ప్రమాదం తప్పుతుంది.

– డాక్టర్ వీవీ కిరణ్, అసోసియేట్ ప్రొఫెసర్, మానసిక వ్యాధుల వైద్యవిభాగం, జీజీహెచ్, గుంటూరు

మహిళా సాధికారతకు కృషి

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- మహిళా గ్రూపులకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ



ర్యాలీలో కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జేసీ, అధికారులు


నరసరావుపేట: రాష్ట్రంలో మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో శనివారం నిర్వ హించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాలలో మంత్రి గొట్టిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధ్యక్షత వహించారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, చిలక లూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో వృద్ధి చెం దడం మంచి పరిణామమన్నారు. సీఎం చం ద్రబాబు కృషితో మహిళలకు మేలు జరిగింద న్నారు. రాజ్యాంగంలో మహిళలు గౌరవంగా జీవిం చే హక్కును డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కల్పించార న్నారు. ఎన్టీఆర్ ఆస్తిలో, రాజకీయాల్లో అతివలకు సమాన హక్కులు కల్పించారని తెలిపారు. ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ మహిళలు లేకుండా సమాజం మనుగడ కూడా కష్టమేనని పేర్కొన్నారు. మహిళలకు సీఎం సమాజంలో సముచితస్థానం కల్పించారని తెలిపారు. అందువల్లే ఎక్కువగా రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అన్నింటినీ ఆడపిల్లల పేరున అందిస్తున్నారని వ్యాఖ్యానించారు. అంద రినీ ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతతోపాటు సమాజ ప్రగతిలోనూ గణనీ యమైన పాత్ర పోషిస్తున్నట్లు గుర్తుచేశారు. ఈ సం దర్భంగా 603 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ.125.87 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. వేడుకల్లో భాగంగా క్రీడలు, సాంస్కృ తిక కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలకు బహుమ తులు అందజేశారు.



మహిళలకు బహుమతులు అందిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని శనివారం స్టేషన్‌రోడ్డులోని గాంధీపార్కు నుం చి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జేసీ సూరజ్ గనోరే, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ ప్రియ, అదనపు ఎస్పీ జేవీ సంతోష్ పాల్గొన్నారు. మహిళా పోలీసులు తమ వాహనాలతో వెంట వచ్చారు. మహిళా ఎన్‌సీసీ క్యాడెట్లు, స్కౌట్ విద్యా ర్థినులు, ఉద్యోగినులు, పలు విద్యాసంస్థలకు చెం దిన విద్యార్థులు, పోలీసులు పాలుపంచుకున్నారు.

మగువలు అన్ని రంగాల్లో ముందుండాలి



న్యాయమూర్తి పి.అలేఖ్యను సన్మానిస్తున్న దృశ్యం

గురజాల: మహిళలు అన్ని రంగాల్లో ముందుం డాలని సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కోర్టు భవనాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముం దుంటున్నారన్నారు. మహిళలను గౌరవించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.అలేఖ్యతోపాటు పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి, బండి వీరభద్రుడు, వీఎస్‌వీ హనుమంతరావు, జక్కా చెన్నకేశవరావు, కె.ప్రభుదాసు, జానీబాష, కె.చలమరాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో అతివల పాత్ర కీలకం

జిల్లా పంచాయతీ అధికారి భాస్కరరెడ్డి

సత్తెనపల్లి: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని జిల్లా పంచాయతీ అధికారి జి.భాస్కర రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లాలో ఏకైక మోడల్ మహిళా స్నేహ పూర్వక గ్రామంగా ఎంపికైన నం దిగామలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం మండల స్థాయిలో ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో భాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలను గౌరవించాల ని, మగవారి ఎదుగుదల వెనుక స్త్రీ ఉంటుంద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నంది గామ ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ జిల్లాస్థాయిలో మంచి గుర్తింపు కలిగి ఉందని, ఈ స్ఫూర్తిని కొనసాగిం చాలని ఇక్కడి హరిత రాయబారులను ప్రశంసిం చారు. ఉత్తమ మోడల్ మహిళా ఫ్రెండ్లీ గ్రామం గా ఎంపికైన నందిగామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సత్తెనపల్లి ఎంపీడీఓ బండి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా గ్రీన్ అంబాసిడర్లను, అన్ని శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు.



నందిగామలో మహిళలను సత్కరిస్తున్న డీపీఓ భాస్కరరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు

గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిం చి, హాకీలో జాతీయస్థాయి పోటీలకు ప్రాతి నిధ్యం వహించిన ధరణిని సన్మానించారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలు, ఉద్యోగినిలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజే శారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ల సాంబయ్య, ఈటీసీ బాపట్ల ఫ్యాకల్టీ మెంబర్ ఆర్.వర్ధని, డీటీ ఎం నాగేశ్వరరావు, డీఆర్‌పీ ఎం.నరసింహనా యక్, డీఎల్‌సీఓ అహ్మద్ బీ, గ్రామ సర్పంచ్ బి.రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇరువురు వైఎస్సార్‌ సీపీ నేతలకు రాష్ట్రస్థాయి పదవులు



నరసరావుపేట: జిల్లాలోని ఇరువురు వైఎస్సార్‌ సీపీ నాయకులను పార్టీ అధ్యక్షుడు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీలలో వివిధ హోదాల్లో నియమిస్తూ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ స్టేట్‌ బీసీ సెల్‌ జనరల్‌ సెక్రటరీగా జంగాల సింగరయ్య, స్టేట్‌ ఇంటలెక్చ్యువల్‌ ఫోరం సెక్రటరీగా ఎలుగు మద్దిలేటి స్వామి (ఈఎం స్వామి)ని నియమించారు.

డ్రోన్‌ నిఘాతో మందు బాబులపై కేసులు



పెదకాకాని: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ టీపీ నారాయణస్వామి శనివారం తెలిపారు. వివరాలు.. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ ఆదేశాల మేరకు మద్యం తాగుతున్న వారిని గుర్తించేందుకు డ్రోన్‌తో నిఘా ఉంచారు. గ్రామ శివారులోని పొలాల్లో, చెట్ల కింద మద్యం తాగుతున్న వారు సులువుగా దొరికిపోతున్నారు. డ్రోన్‌ కెమెరా ద్వారా ఏ ప్రాంతంలో ఓపెన్‌ తాగుతున్నారో ఆ ప్రాంతానికి పోలీసు సిబ్బంది చేరుకుని వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడంపై కేసులు నమోదు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

బెదిరింపులు.. ప్రలోభాలు

- మాచర్ల మండల పరిషత్‌ సమావేశంలో టీడీపీ నేతల హల్‌చల్‌
- వైఎస్సార్‌ సీపీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లపై దౌర్జన్యం
- బడ్జెట్‌ అంచనాలు ఆమోదింపజేసుకున్న వైనం



మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశానికి హాజరైన కొద్ది మంది సభ్యులు, అధికారులు

నరసరావుపేట: అసలు బలమేలేని మండల పరిషత్‌లో పాగా వేసేందుకు కూటమి నేతలు, కుట్రలు, కుతంత్రాలకు, బెదిరింపులకు గురిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. మాచర్ల మండల పరిషత్‌లో 14 ఎంపీటీసీల్లో కూటమికి ఒక్క ఎంపీటీసీ కూడా లేరు. అయినా శనివారం జరిగిన మండల పరిషత్‌ అత్యవసర సమావేశంలో బలవంతంగా ఎంపీటీసీలను తమ ఖాతాలో వేసుకొని ఎట్టకేలకు బడ్జెట్‌ అంచనాలను ఆమోదించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎలాగైనా మండల పరిషత్‌ను స్వాధీనం చేసుకోవాలని కుయుక్తులు పన్నుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీపీగా చేస్తున్న బూడిద మంగమ్మ ఏడు నెలల క్రితం అనారోగ్యంతో సెలవుపై వెళ్తూ మొదటి వైస్‌ ఎంపీపీగా ఉన్న పోతురెడ్డి సుజాతకు బాధ్యతలివ్వాలని సభ్యులందరి చేత తీర్మానం చేయించి తీర్మాన పత్రాన్ని, సెలవు మంజూరు దరఖాస్తును అప్పటి జెడ్పీ సీఈఓను స్వయంగా కలిసి అందించారు. ఇదే అదనుగా భావించిన కూటమి నేతలు కుట్రలకు తెరలేపారు. జిల్లా అధికారుల నుంచి ఇన్‌చార్జి ఎంపీపీ బాధ్యతలను సుజాతకు రాకుండా అడ్డుకుంటున్నారు. ఒక్క సభ్యుడూ లేని మండల పరిషత్‌లో రెండవ వైస్‌ ఎంపీపీగా ఉన్న పరిమళ మనీషాను నయానో.. భయానో తమ వైపునకు తిప్పుకొని ఆమెను అడ్డం పెట్టుకుని మండల పరిషత్‌ను ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని కూటమి నేతలు పన్నిన కుయుక్తులు ఏడు నెలలుగా ఫలించలేదు. ఒక్కరు తప్పితే మిగతా 13 మంది వైఎస్సార్‌ సీపీ వైపే ఉన్నారు.

- అయితే శనివారం జరిగిన అత్యవసర సమావేశంలో అధికార పార్టీ నాయకులు మండల పరిషత్‌ కార్యాలయంలోకి ప్రవేశించి సంబంధిత ఎంపీటీసీలను బెదిరింపులకు, ప్రలోభాలకు గురిచేస్తూ హల్‌చల్‌ సృష్టించారు. ఉదయం 11గంటలకు ప్రారంభమైన సమావేశం మధ్యాహ్నం 2గంటలు దాటుతున్నా నలుగురు మాత్రమే హాజరు కావటంతో ఎలాగైనా మరొక ఎంపీటీసీని తెప్పించి బడ్జెట్‌ అంచనాలను ఆమోదం చేసుకోవాలనే కూటమి నేతల కుతంత్రాలకు తెరలేపి ఎంపీటీసీలను బెదిరించి, బుజ్జగించి ప్రలోభాలకు గురి చేసి ఎట్టకేలకు ఐదుగురితో సంతకాలు చేయించి బడ్జెట్‌ ఆమోదం చేసుకున్నారు. సమావేశానికి హాజరైన వైఎస్సార్‌ సీపీ సర్పంచ్‌ల పై కూటమి నేతలు దూషణకు పాల్పడి దౌర్జన్యాలకు దిగారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఈ సమావేశ ప్రాంతంలో ఉండకూడదని, వెళ్లిపోవాలని ఆగ్రహిస్తూ ఇతర మండలాల నుంచి వచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు వారిపై దౌర్జన్యం చేస్తూ ఆ ప్రాంతం నుంచి వెళ్లగొట్టారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఐ, ఎస్‌ఐల ముందే కూటమి నేతలు దౌర్జన్యాలకు పాల్పడడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు

సంవత్సర బడ్జెట్‌ అంచనాలను ఉన్నతాధికారులకు నివేదించేందుకు అత్యవసర సమావేశం నిర్వహించాం. ఈ సమావేశానికి పశువేముల, కంభంపాడు 2, చింతలతండ, జమ్మలమడక, కొప్పునూరుకు చెందిన ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. వైస్‌ ఎంపీపీ–2గా ఉన్న పరిమళ మనీషా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఐదుగురు సభ్యుల ఆమోదంతో బడ్జెట్‌ అంచనాలను ఆమోదించి ఉన్నతాధికారులకు అందజేస్తాం.

– ఫణికుమార్‌ నాయక్‌, ఎంపీడీఓ

జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తే మాదిగలకు నష్టం

నెహ్రూనగర్‌(గుంటూరు ఈస్ట్‌): ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా కాకుండా రాష్ట్ర యూనిట్‌గా చేపట్టాలని ఎమ్మార్పీఎస్‌ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్యమాదిగ డిమాండ్‌ చేశారు. శనివారం గుంటూరులోని అంబేడ్కర్‌ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు చంద్రబాబునాయుడు వర్గీకరణ కోసం ఏక సభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని.. అయితే లోపభూయిష్టమైన అమలు సాధ్యంకాని జిల్లా యూనిట్‌ వర్గీకరణ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని కోరారు. జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేస్తే విద్య ప్రవేశాలు, ఉద్యోగ నియామకాలు, ఆర్థిక అంశాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా రాష్ట్ర యూనిట్‌గానే వర్గీకరణ చేస్తున్న నేపథ్యంలో ఏపీలో కూడా చంద్రబాబునాయుడు వర్గీకరణను జిల్లా యూనిట్‌గా కాకుండా రాష్ట్ర యూనిట్‌గా అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో సంఘ నాయకులు మానికొండ శ్రీధర్‌, ఏటుకూరి విజయ్‌కుమార్‌, చిలువూరు నాగరాజు, భూషణం పాల్గొన్నారు.

కూటమి కూసాలు కదిలేలా ఫీజు పోరు

వైఎస్సార్‌ స్టూడెంట్స్‌ యూనియన్‌ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య

నగరంపాలెం: కూటమి ప్రభుత్వ కూసాలు కదిలేలా ఫీజు పోరుకు తరలిరావాలని వైఎస్సార్‌ స్టూడెంట్స్‌ యూనియన్‌ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య పిలుపునిచ్చారు. ఈ నెల 12న వైఎస్సార్‌ సీపీ చేపట్టనున్న ఫీజు పోరుని జయప్రదం చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో విద్యార్థి నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు చిన్నాబత్తిన వినోద్‌ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ బకాయిలను చెల్లించకపోవడంతో విద్యార్థులను విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం తక్షణమే కపట నాటకాలు నిలిపివేయాలని అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ ఆలస్యంకావడంతో చదువులు అర్ధాంతంగా నిలిపివేయాల్సి వస్తోందని వాపోయారు. తద్వారా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. పిల్లల ఫీజులకు డబ్బులు చెల్లించలేక తల్లిదండ్రులు అప్పులు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో పలు కళాశాలల కమిటీ అధ్యక్షులు మణిచౌదరి, సుభానీ, శ్రీకాంత్‌, ప్రవీణ్‌, మస్తాన్‌రెడ్డి, యూనియన్‌ జిల్లా ఉపాధ్యక్షుడు బడే జగదీష్‌, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గురిశెట్టి రవి, గంటి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మస్తాన్‌, కరీం, రాజేష్‌, అజయ్‌, జిల్లా కార్యదర్శులు సన్ని, రామకృష్ణ, కిరణ్‌ పాల్గొన్నారు.

మాజీ స్పీకర్‌ తనయుడిపై పెట్టిన కేసు రాజీ

- లోక్‌ అదాలత్‌కు హాజరైన కోడెల శివరామ్‌
- ఫిర్యాదుదారుడు నాగరాజు రాజీ పడటంతో కేసు కొట్టివేత

నరసరావుపేటటౌన్‌: మాజీ స్పీకర్‌ కోడెల శివప్రసాదరావు తనయుడు శివరామ్‌పై పెట్టిన కేసు విషయమై మాజీ రంజీ క్రికెటర్‌ బుడుమూరి నాగరాజు శనివారం లోక్‌ అదాలత్‌లో రాజీ పడ్డాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోడెల తనయుడు, తనయురాలిపై నరసరావుపేట, సత్తెనపల్లిలో నమోదైన బలవంతపు వసూళ్లు, చీటింగ్‌ కేసులు ఒక్కొక్కటి రాజీమార్గం ద్వారా పరిష్కారం అవుతున్నాయి. ఈ వ్యవహారంలో బాధితులను పోలీసులతో బెదిరించి రాజీ కుదుర్చుకున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నాగరాజు తన వద్ద కోడెల శివరామ్‌ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.15 లక్షలు తీసుకున్నాడని, ఉద్యోగం రాకపోవటంతో డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడ్డాడని గతంలో నాగరాజు టూటౌన్‌ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఆ కేసు జాతీయ లోక్‌అదాలత్‌ ముందుకు వచ్చింది. నిందితుడిగా కోడెల శివరామ్‌ హాజరయ్యారు. ఫిర్యాదుదారుడైన నాగరాజు రాజీ పడటంతో కేసును కొట్టివేశారు. అనంతరం నాగరాజు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా కేసు పెట్టినట్లు తెలిపాడు. ఇదిలా ఉండగా నాగరాజుపై రాష్ట్రంలోని గుంటూరు, విజయవాడ, వైజాగ్‌ తదితర ప్రాంతాల్లో చీటింగ్‌, బ్లాక్‌మెయిలింగ్‌ కేసులు ఉన్న విషయం తెలిసిందే.

లారీ ఢీకొని యువకుడు మృతి



రాజుపాలెం: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మాచర్ల–గుంటూరు రహదారిపై రెడ్డిగూడెం రైస్‌ మిల్లు వద్ద శనివారం రాత్రి జరిగింది. పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన సంధ్యానాయక్‌ (26)అనే యువకుడు సత్తెనపల్లి నుంచి పిడుగురాళ్ల వెళుతుండగా అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌ఐ కె.వేణుగోపాల్‌ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పీ–4 సర్వే ప్రారంభం



భట్లూరులో పీ–4 సర్వేలో గృహనిర్మాణ శాఖ ఏఈ సుబ్బారావు, పీఎస్‌ శ్రీనివాసరావు

సత్తెనపల్లి: పేదరిక నిర్మూలనకు నిర్వహించనున్న పీ–4 (పబ్లిక్‌ ప్రైవేట్‌ పీపుల్స్‌ పార్టనర్‌ షిప్‌) ను ఉగాది నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సత్తెనపల్లి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ ఎత్తివేయడంతో ఈ సర్వే శనివారం నుంచి ప్రారంభమైంది. ఈనెల 18వ తేదీకి సర్వే పూర్తి చేయనున్నారు.

అడుగుతున్న ప్రశ్నలు ఇవి...

- కుటుంబ యజమాని పేరు
- ఆధార్‌, సెల్‌ఫోన్‌ నెంబర్‌
- ఇంట్లో సభ్యులు ఏ పని చేస్తున్నారు
- నెలకు కుటుంబ ఆదాయం ఎంత
- డిగ్రీ, ఆ పైన చదివిన వారెందరు
- వృత్తి, వ్యవసాయం, భూమి, పట్టణ ఆస్తి వివరాలు, వాహనాలు
- ఇంటి స్థితి
- వంటగ్యాస్‌ వినియోగిస్తున్నారా!
- కుళాయి కనెక్షన్‌ ఉందా!
- టీవీ, రిఫ్రిజిరేటర్‌, ఏసీ, ఇతర ఎలక్ట్రానిక్‌ వస్తువుల వినియోగం
- కుటుంబ నెలవారీ ఖర్చు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏ ఏ పథకాలు అందుతున్నాయి. తదితర వివరాలను సేకరిస్తున్నారు.

ఇదీ షెడ్యూల్‌...

సత్తెనపల్లి మండలంలో శనివారం సర్వే ప్రారంభమైంది. ఈనెల 18వ తేదీలోగా పూర్తి చేయాలి. 21 నుంచి 23 వరకు గ్రామాల వారీగా సభలు నిర్వహించి వివరాలు వెల్లడిస్తారు. 24 నుంచి 26 వరకు ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఈ నెల 27 నుంచి 29 వరకు వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి తుది జాబితా ప్రకటిస్తారు. 30న ఉగాదికి కార్యక్రమ వివరాలు ప్రకటిస్తారు.

వీరికి మినహాయింపు...

- గ్రామీణ ప్రాంతాల్లో 10 ఎకరాల భూమి ఉన్న వారు
- పట్టణ ప్రాంతాల్లో సొంత నివాసం ఉన్నవారు
- నాలుగు చక్రాల సొంత వాహనం ఉన్నవారు
- ఇంట్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు
- ఆదాయపు పన్ను చెల్లించేవారు
- 200 కంటే ఎక్కువ యూనిట్లు విద్యుత్‌ వినియోగించే వారి వివరాలు సేకరించారు. రాష్ట్రవ్యాప్తంగా పేదరికం రూపుమాపేందుకు ప్రభుత్వ ఈ సర్వే చేపట్టిందని ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలి

శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్‌



సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మహిళలు

నరసరావుపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో అతివలు పోరాటాలకు సిద్ధం కావాలని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్‌ డి.శివకుమారి పిలుపునిచ్చారు. పట్టణంలోని యూటీఎఫ్‌ జిల్లా కార్యాలయంలో శనివారం యూటీఎఫ్‌, సీఐటీయూ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యూటీఎఫ్‌ జిల్లా సహాధ్యక్షురాలు ఎ.భాగేశ్వరిదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శివకుమారి మాట్లాడుతూ.. మహిళా సాధికారత గురించి పాలకుల ఉపన్యాసాల్లో తప్ప ఆచరణలో ఏమీ లేదన్నారు. కనీస రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తీరుతో మహిళా సాధికారత వెనుకబడిందన్నారు. సమాన పనికి సమాన వేతనం అందడం లేదని, స్థిరమైన ఉపాధి లభించడం లేదన్నారు. సమాన అవకాశాలు మహిళలకు దూరంగా ఉన్నాయన్నారు. అంగన్వాడీ, ఆశా, మున్సిపల్‌, భవన నిర్మాణ, ఇతర రంగాలలో వేలాదిమంది మహిళలు మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి రజిని, సంఘం సీనియర్‌ నాయకులు గద్దె ఉమశ్రీ, నాయకులు ఎస్‌.దుర్గా బాయి, నాగమ్మ బాయి, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి సాగర్‌మాత



సమష్టి దివ్యబలిపూజలో ప్రసంగిస్తున్న నెల్లూరు సహవారస పీఠాధిపతులు డాక్టర్‌ పిల్లి అంథోని

విజయపురిసౌత్‌: ఎందరో భక్తులకు దర్శనం ఇస్తూ కోరిక కోరికలు తీర్చే తల్లి సాగర్‌మాత అని నెల్లూరు సహవారస పీఠాధిపతులు డాక్టర్‌ పిల్లి అంతోని ఉద్బోధించారు. రెండో రోజైన శనివారం ఆయన సాగరమాత ఆలయంలోని జపమాల క్షేత్రంలో ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్‌ బాలసాగర్‌ ఆధ్వర్యంలో జరిగిన సమష్టి దివ్యబలిపూజలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రైస్తవ భక్తులంతా సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. సాటివారిని ఆదరించడం, ప్రేమను పంచిపెట్టడం క్రైస్తవ్యం ప్రధాన లక్షణమన్నారు. సృష్టికర్త సైతం అమ్మ ద్వారానే ఈ లోకానికి వచ్చాడన్నారు. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు. మరియమాత మన మధ్యలో నిలిచి కాపాడుతుందన్నారు. గురుశ్రీ చిన్నాబత్తిని కిరణ్‌ కుమార్‌, తుమ్మా కరుణాకరరెడ్డి, గురుశ్రీ పామిశెట్టి బాలస్వామి, గురుశ్రీ ఆర్‌ రాజు, గురుశ్రీ అల్లం చిన్న శౌరెడ్డి, గురుశ్రీ రవికుమార్‌లచే దివ్య బలిపూజ, స్తుతి ఆరాధనలు జరిగాయి. రాత్రి తేరు ప్రదక్షిణ,సాగర్‌మాత బృందం వారిచే సాగర్‌మాత మహిమలు బుర్రకథ, 9గంటలకు శిలువ ధారి బైబిల్‌ నాటకం కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రకృతే దేవుని ఆయుధం



ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

- హోసన్నా మినిస్ట్రీస్‌ పాస్టర్‌ రమేష్‌
- కొనసాగిన 3వ రోజు గుడారాల పండుగ ప్రార్థనలు



మాట్లాడుతున్న పాస్టర్‌ రమేష్‌



పాస్టర్‌ రాజు



పాస్టర్‌ అనిల్‌

అమరావతి: ప్రకృతే దేవుని ఆయుధమని, ప్రభువైన ఏసుక్రీస్తు మనపక్షాన నిలిస్తే ప్రకృతిలోని పంచభూతాలు సహకరించి ఆనందింపచేస్తాయని పాస్టర్‌ రమేష్‌ అన్నారు. శనివారం మండల పరిధిలోని లేమల్లె హోసన్నా దయాక్షేత్రంలో హోసన్నా మినిస్ట్రీస్‌ ఆధ్వర్యంలో 48వ గుడారాల పండుగ మూడవరోజు రాత్రి సమయంలో ప్రార్థనలకు వచ్చిన లక్షలాది మంది విశ్వాసులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేవుని చేతిలో ఉన్న అతిపెద్ద ఆయుధం ప్రకృతి అని, దానిని మనం కాపాడుకోవాలన్నారు. ప్రకృతిలో గాలి, నీరు పంచభూతాలు ఎంతో శక్తివంతమైనవని, అలాంటి శక్తివంతమైన ఆయుధాలను వశపరుచుకున్న సర్వశక్తి మహిమగల దేవుడిని మనం స్తుతించాలన్నారు. హోసన్నా మినిస్ట్రీస్‌ అధ్యక్షుడు పాస్టర్‌ అబ్రహాం, చీఫ్‌ పాస్టర్‌ జాన్‌వెస్లీలు దయాక్షేత్రం పాటల పుస్తకంలోని దేవుని గీతాలను ఆలపించారు. రెండవ వర్తమానంలో ఒంగోలుకు చెందిన పాస్టర్‌ రాజు మాట్లాడుతూ దేవుణ్ణి పూర్ణ మనస్సుతో ఆరాధించాలన్నారు. పాస్టర్‌ అనిల్‌ మాట్లాడుతూ దేవుని వాక్యాలను మన హృదయాలలో స్థిరపరుచుకుని నిరంతరం ధ్యానించాలన్నారు. తిరుపతికి చెందిన పాస్టర్‌ సాగర్‌ బృందం, సిస్టర్‌ ప్రేమ బృందం స్తుతి గీతాలు ఆలపించారు. అదేవిధంగా హోసన్నా మినిస్ట్రీస్‌ నిర్వహిస్తున్న బైబిల్‌ కాలేజీలో 2024వ సంవత్సరంలో శిక్షణ పొందిన 183 మంది విద్యార్థులకు సర్టిఫికేట్‌లు ప్రదానం చేశారు. ఈ ప్రార్థనల్లో దేశం నలుమూలల నుంచి వచ్చిన లక్షలాదిమంది విశ్వాసులు పాల్గొన్నారు.

చెట్టుకు వేలాడిన కళేబరం

బల్లికురవ:గుర్తు తెలియని వ్యక్తి ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడగా శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని పాతమల్లాయపాలెం గ్రా మం నుంచి సోమవరప్పాడు వెళ్లే దారిలో ఉన్న కొండ సమీపంలో వేపచెట్టుకు 40 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఈ ఘటన జరిగి చాలా రోజులు కావటంతో శవం.. కళేబరంగా మారింది. శనివారం పాఠశాలలకు సెలవు కావటంతో ఆడుకునేందుకు అటువైపు వెళ్లిన విద్యా ర్థులు చెట్టుకు వేళ్లాడుతున్న కళేబరం గుర్తించగా.. తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జీవీ చౌదరి, రైటర్‌ ఆంజనేయులు, సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కళేబరాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ 10th,ఇంటర్(ఒకేసారిలో), డిగ్రీ(1–శింగిలో) BA, B.Com, BSc, MA, MCom, MBA, MSc(All Groups) పాస్ గ్యారంటీ ఫీజు, సంప్ర॥ శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11, బ్రాడీపేట, Gnt. 8555825538

■ షార్ట్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2025 అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్ పేట, గుంటూరు. 73967 55801, 73865 51911

REAL ESTATE

■ గుంటూరు రాజధానికి వెళ్ళు మార్గంలో JKC కాలేజ్ నల్లపాడు పోలీస్‌స్టేషన్ మార్గంలో దామరపల్లి రెసిడెన్షియల్ దగ్గరలో Open ప్లాట్లు కలవు. చ॥గ॥ 13500/- సంప్ర: 8331095126

■ రాజధాని అమరావతి ORRకి దగ్గర నందిగామ ప్రక్కన బండిపాలెం ఊరిలో 100గ॥, 380000. కొద్ది ప్లాట్లు మాత్రమే కలవు Reg.ఫ్రీ 8121001123, 8125394155

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఫాంలాండ్ వెంచర్ లో పెట్టుబడి పెట్టండి 30 సంవత్సరాలు స్థిరమైన ఆదాయాన్ని పొందండి. 98880 84333

■ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్ మస్నెం లతీష్ గౌడ్. Ph: 98489 86831

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, కాజ, పెదకాకాని, నంబూరు, కంతేరు మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ సంప్ర॥ జనచైతన్య మా ప్రత్యేకత. 7382396677

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, కొప్పురావూరు, కంతేరు, రావెల, తాడికొండ అడ్డరోడ్డు, నిడుముక్కల మరియు చిలకలూరిపేట రోడ్డులోని అన్ని వెంచర్లలో జనచైతన్య, అభినందన లోని ప్లాట్స్ అ॥కొ॥ 9849522257

FLAT FOR SALE

■ పట్టణ నివాస్: ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వే గేట్ దగ్గర అత్యంత నాణ్యతతో గ్యారెజ్ & వాటర్ ఫౌండేషన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలకే. ఫోన్ 9848110543, 8885566086

■ గుంటూరు కొత్తపేట స్టార్ హాస్పిటల్ వెనుక Harmony Enclave 2 BHK 1365 Sft ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మకం. 9703888477, 7702325888

■ తెనాలి ఐతానగర్, లింగారావు సెంటర్ అనిత రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్‌రూమ్, ప్లాట్ నెం. 501 ఇంటీరియర్‌తో రెడీ టు అక్యుపెన్సీ. ఫోన్: 92465 20636, 97045 98230

HOUSE FOR SALE

■ గుంటూరు రాహుల్‌గాంధీనగర్ 4వ లైను (RTC కాలనీ ప్రక్కన) 208 గజాల రేకుల షెడ్ ఇల్లు పంపు, కరెంట్ కలదు అమ్మబడును. సంప్ర: 98484 43878

■ అమరావతి రోడ్డుకి దగ్గరలో అన్నపూర్ణ నగర్ 1818 నార్త్ ఫేసింగ్ గ్రూప్ హౌస్ 4th ఫ్లోర్, ఫ్లోర్ కి ఒక ఫ్లాట్ మాత్రమే 89 లక్షలు 1% కమీషన్ తీసుకోబడును. 90308 07472

■ విజయవాడకు దగ్గరలో తాడేపల్లి, వడ్డేశ్వరం గ్రామంలో 2 సెంట్లలో ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 97053 38779, 98487 04450

OLD BUILDINGS

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్లు పగులగొట్టబడును. పాతకలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ గుంటూరు, పెదపలకలూరు, చినపలకలూరు మరియు తురకపాలెం ప్రాంతాలలో తూర్పు, పడమర ఫేసింగ్ గల ఇళ్ళ స్థలాలు అమ్మకానికి కలవు. 9441111569

■ గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ఫేస్-1 లో 67 x 45 కొలతలు కలిగిన 337చ.గ కమర్షియల్ సైట్ అమ్మబడును. సంప్ర॥ 98660 30052, 93941 01817, 98481 62085

■ ఉగాది మరియు రంజాన్ స్పెషల్ ఆఫర్: 1+1 ప్రకాశం జిల్లా, అద్దంకిలో చ.గ. 2000/-కే ఎన్ని గజాలు కొంటే అన్ని గజాలు ఫ్రీ మరియు కరవేడు దగ్గర 22 సెంట్లు 96 ఎర్రచందనం మొక్కలతో 4,50,000/- మాత్రమే. ✆ 95739 31198

LEASE

■ విజయవాడ దగ్గర, కంకిపాడు గ్రామం మెయిన్ రోడ్, వ్యవసాయ మార్కెట్, ఎదురు 850 చ॥ గ॥ కమర్షియల్ స్థలం లీజుకు ఇవ్వబడును. ✆ : 93941 55562

TOLET COMMERCIAL

■ గుంటూరు RTC బస్టాండు ఎదురు (మెయిన్ గేట్) రన్నింగ్ చేసుకొనుటకు అనువైన హోటల్ సరోవర్ రెస్టారెంట్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9848585469

SERVICES

BUSINESS OFFER

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబీ డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదింపబడినది) సంప్ర॥ 8376001873, 96430 10487, 8376089771, 011-25920179

BOREWELLS

■ విజయ బోర్‌వెల్స్: 4-1/2, 601/2, 7", 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు సంప్ర॥ 98662 22717, 9848183887

FOR SALE

■ అత్యంత సహజమైన ముడి(రా) తేనె 5 టన్నులు అతి తక్కువ ధరలో అమ్మకానికి సిద్ధంగా ఉన్నది. నవీన్, బాపట్ల. ✆ 8059290938

■ లక్ష్మీపురంలోని Fleshazo రెస్టారెంట్ యదాతదంగా అమ్మకమునకు కలదు. మరియు బృందావన్ గార్డెన్స్, కోస్టల్ బ్యాంక్ పైన 2200Sft అద్దెకు కలదు. 7702513986, 9849094439

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ, లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

PACKERS & MOVERS

■ Y K ప్యాకర్స్ & మూవర్స్ : గుంటూరు సిటీ జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో మీ ఇంటి సామాన్లు జాగ్రత్తగా చేరవేయు సంస్థ మరియు పాత కార్లు అ॥, కో॥ 7780624445, 9182196387

WANTED

■ గోరంట్ల, లాం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను & క్రొత్తగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌లో పనిచేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలీతో కావలెను. వసతి సదుపాయం కలదు. పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు స్త్రీ/పురుష వర్కర్స్ కావలెను 6305495510

■ 7 Hills గుంటూరు ఆఫీస్ నందు వర్క్ చేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ (F) & మార్కెటింగ్ సేల్స్ రిప్రజెంటేటివ్ (M)కావలెను. సంప్ర॥ 7288877785

■ అమరావతిలోని సుజుకి షోరూంలో పనిచేయుటకు అందమైన వాక్ చాతుర్యం గల 30 సం॥లోపు అమ్మాయి కావలెను. సంప్ర॥ 8886346999

■ 8Kన్యూస్ APPలో వర్క్ చేయుటకు జర్నలిజంలో అనుభవంగల కంటెంట్ రైటర్స్, డిజిటల్ మార్కెటింగ్, కంప్యూటర్ నాలెడ్జ్ గలవారు కావలెను. వర్క్‌ప్లేస్: తాడేపల్లి, వడ్డేశ్వరం, గుంటూరు. 97047 44501

■ అన్‌లోడర్స్ పురుషులు కావలెను. 8గం॥ డ్యూటీ Age:25-45 years ఆధార్‌కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచిజీతం + ESI + EPF కలవు. ✆ 9100028528, 7396128206

■ మీకు అధిక ఆదాయం కావాలంటే మీరు చేసే పనికి ఆటంకం లేకుండా మీ ఖాళీ సమయంలో 2-3 గంటలు వర్క్ చేసి అధిక ఆదాయం పొందే అవకాశం. 99898 64642

■ ప్రముఖ ప్రైవేట్ సంస్థ నందు పనిచేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. అర్హత: 10వ తరగతి పైబడిన జీతం:14,000/-+ Incentives + బైక్ సపోర్ట్ కలదు. ✆ 9573295650, 7675077767, 9398093511

■ ప్రముఖ దంతవైద్యశాల నందు పని చేయుటకు అసిస్టెంట్స్ మరియు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: 95154 15343

■ Wanted Teachers (KG to X) Wanted Experienced Teachers for a Reputed English Medium School in GNT ✆ 63050 28254

■ We are hiring for the Jayalakshmi NEXA car Showroom Wanted Experience Relationship Managers. Contact: 91007 87054

■ జ్యువెలరీ షోరూమ్స్‌లో సేల్స్‌స్టాఫ్, మేనేజర్ ఉద్యోగాలు (M/F 19-35) ఇంటర్/ డిప్లొమా/ డిగ్రీ వారికి 30 రోజుల శిక్షణ 20 వేల జీతం. సూర్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జువెలరీ 2/3 బ్రాడీపేట, గుంటూరు. 9866002288

■ తాడేపల్లి, కాజ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్లకు దగ్గరలో పనిచేయుటకు హౌస్ కీపింగ్, సప్లయర్స్ (M/F) కావలెను. 8గంటలు డ్యూటీ జీతం:రూ.12వేలు మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను: డ్యూటీ 12గంటలు జీతం:రూ.12వేలు. సంప్ర॥ 8008085690

■ తెనాలిలోని శ్రీమ డిజిటల్స్ నందు తెలుగు టైపింగ్ & ఫోటోషాప్‌లో అనుభవం కలిగిన యువతి, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 8888849494, 9959595827

■ గుంటూరులోని ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు క్యాషియర్స్, వెయిటర్స్ P/T, F/T కావలెను. రూం + భోజన వసతి సౌకర్యం కలదు.సంప్ర॥ 9160320319

■ L.G అథరైజ్డ్ డీలర్, పద్మశ్రీవ సర్వీసెస్ మంగళగిరి వారికి డిగ్రీ అర్హత, కంప్యూటర్ అనుభవం ఉన్న డేటాఎంట్రీ ఆపరేటర్స్ (M & F) కావలెను. సంప్ర: 9121280602, 9177992200

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, బోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30 సం.లోపు జీ. 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44622

■ చిలకలూరిపేట దగ్గర గల ఫ్యాక్టరీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. శ్రీరాజరాజేశ్వరి సెక్యూరిటీ సర్వీసెస్. సంప్రదించండి: 80082 02789, 70325 59533.

■ తెనాలి దగ్గర దుగ్గిరాల ప్రముఖ కాఫీ పరిశ్రమలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను జీతం 16000/-, పీఫ్ ఇఫ్. (సి.ఎల్), క్యాంటీన్ సదుపాయం కలదు. ✆ 9398011777, 8096161777

■ హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పనిచేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/ మగ/ జంట కావలెను. ఫోన్: 9347556162/ 8309615249

■ ఒమేగా హాస్పిటల్ నందు వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీ:20k ఫోన్: 8977639663, 8977639662

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పత్రికలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారుల తీరుకు లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.